# మా కుమారుడికి పోలీస్ ఉద్యోగం వస్తుందనుకోలే..

**దండిగ జయమ్మ, సోమయ్య దంపతులు, గుమ్మడవెల్లి**



దండిగ జయమ్మ- సోమయ్య దంపతులు, గుమ్మడవెల్లి

లింగాలఘనపురం, అక్టోబర్ 31 : మేము యాదవ కులస్థులం..మాకు ఇద్దరాడపిల్లలు, కుమారుడు. గొర్రెలను కాస్తూ ఎవుసం చేసుకుంటూ ఆడపిల్లల పెళ్లిళ్లు చేశాం. నా కుమారుడు దండిగ నరేందర్‌ను బీటెక్ వరకూ చదివించాం. ఎలాంటి పైరవీలు లేకుండా, ఎవరికీ లంచాలు ఇవ్వకుండానే నా కుమారుడి ప్రతిభకు సీఎం కేసీఆర్ ప్రభుత్వం పట్టం కట్టింది. పోలీసు ఉద్యోగాల్లో సివిల్ కానిస్టేబుల్‌గా సెలక్టయ్యాడు. ఇది మాకెంతో సంతోషంగా ఉంది. తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటాం.



దండిగ నరేందర్, కానిస్టేబుల్

**తల్లిదండ్రుల కల నెరవేర్చా : దండిగ నరేందర్**

నాన్న గొర్రెలు కాస్తూ..అమ్మ వ్యవసాయంతోపాటు కూలీ పనులు చేస్తూ నన్ను చదివించారు. కష్టపడి చదివా. మా అమ్మా నాన్నలు పడ్డ కష్టం చూసి ఒక్కోసారి బాధపడే వాడిని. సీఎం కేసీఆర్ ప్రతిభకు పట్టం కట్టడంతో నాకు పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. ఎగ్జామ్స్ రాయడంతో అన్ని పరీక్షల్లో నెగ్గడంతో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యా. ఇప్పుడు నాకెంతో సంతోషంగా ఉంది.

# ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య**



శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివలింగయ్య



జనగామ చౌరస్తా, అక్టోబర్ 31 : శాసన సభ ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సీహెచ్ శివలింగయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏబీవీ డిగ్రీ కళాశాలలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు (పీవో), అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు (ఏపీవో), అదనపు ప్రిసైడింగ్ ఆఫీసర్లకు (ఓపీవో) ఎన్నికల నిర్వహణపై రెండో రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలోని జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలింగ్ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పీవో చెక్ లిస్ట్ ప్రకారం ఎన్నికల సామగ్రి తనిఖీ చేసుకోవాలన్నారు. టెండర్ ఓటు, సర్వీస్ ఓటు, ఛాలెంజ్ ఓటు ఈడీసీ ఓటు, పోస్టల్ బ్యాలెట్ ఓటు, వివిధ రకాల ఓట్లకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకే నిబంధనల ప్రకారం విధులు నిర్వహించాలని సూచించారు. పీవోలు పీవో డైరీ, 17 సీ జాగ్రత్తగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలోని మాస్టర్ ట్రెయినర్స్‌చే ఇప్పటికే పలుమార్లు శిక్షణనిచ్చినట్లు పేర్కొన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజున ఎన్నికల అధికారులు తీసుకోవాల్సిన చర్యలు, విధులు ఏమిటనేది స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ అధికారులు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఓటు వేయడానికి వచ్చే ఓటరు నుంచి మొదటి ప్రాధాన్యతగా వారి ఎపిక్ కార్డు లేదా 12 రకాల ప్రభుత్వ గుర్తింపు పొందిన కార్డులను పరిశీలించి ఓటేయడానికి అనుమతించాలని పేర్కొన్నారు. పో లింగ్ కేంద్రానికి వంద మీటర్ల పరిధిలో ఎన్నికల నిబంధనల ప్రకారం అన్ని సరిగా ఉన్నాయో లేవో తనిఖీ చేసుకోవాలన్నారు. పోలింగ్ పూర్తయిన తర్వాత ఎన్నికలకు సంబంధించిన ప్రతి సామాగ్రిని సంబంధిత కౌంటర్లలో తిరిగి అప్పగించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో మా ర్పులు చేర్పులు చేసిన ఓటర్ల వివరా లు, డెత్ ఓటర్లు, ఇతర ఓటర్ల సమాచారం మార్కింగ్ చేసి ఉంటుందని, దీనికి అనుగుణంగా పీవో చ ర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌కు ఒకరోజు ముందు పోలింగ్ కేంద్రానికి వెళ్లిన ఎన్నికల సిబ్బంది స్థానిక పంచాయతీ కార్యదర్శి, సిబ్బందితో కలిసి కావాల్సిన మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, జనగామ రిటర్నింగ్ అధికారి మురళీ కృష్ణ, నోడల్ అధికారులు అనిల్ కుమార్, రాము, వినోద్‌కుమార్, డాక్టర్ మనోహర్, నాగులు, కోర్నెలియస్, రామాచారి, రవీందర్, రమేశ్, తహసీల్దార్లు మహిపాల్‌రెడ్డి, వెంకటేశ్, పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు పాల్గొన్నారు.



మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు మద్దతు తెలుపుతున్న దాదాసాహెబ్ కాలనీ కుటుంబాలు

# మంత్రి ఎర్రబెల్లికి దాదాసాహెబ్ కాలనీ మద్దతు

**భారీ మెజార్టీతో గెలిపిస్తామని స్థానికుల ఏకగ్రీవ తీర్మానం**

దేవరుప్పుల, అక్టోబర్ 31 : మండల కేంద్రం శివారు దాదాసాహెబ్ కాలనీ(కాశగుడిసెలు) వాసులంతా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకే మద్దతు పలికారు. ఈ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో గెలిపిస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు మంగళవారం గ్రామస్తులంతా సమావేశమై ఏకగ్రీవ తీర్మానం చేశారు. దాదాసాహెబ్ కాలనీలో 103 కుటుంబాలుండగా జనాభా 300 మంది. 180 ఓట్లుంటాయి. వీరంతా బీఆర్‌ఎస్‌కు మద్దతు చెబుతూ తీర్మానం చేశారు. ఇక్కడ 15 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పూర్తవగా, 20 మందికి గృహలక్ష్మి పథకంలో నిధులు మంజూరయ్యాయి. ఐదుగురు మైనార్టీ లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యాయి. స్థానికంగా సీసీ రోడ్లు నిర్మాణం పూర్తవగా, తాగునీటి సమస్య పరిష్కారమైంది. ఈ నేపథ్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు మంగళవారం కాశ గుడిసెలకు రాగా స్థానికులు ఘన స్వాగతం పలికి తామం తా దయన్న వెంటే ఉంటామని స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై దయన్న అంటూ నినాదాలు చేశారు. బీఆర్‌ఎస్ విజయం ఖాయమని స్పష్టం చేశారు.

# దేశ ఐకమత్యం, సమగ్రతను కాపాడాలి

హనుమకొండ సబర్బన్, అక్టోబర్ 31 : దేశ ఐకమత్యం, సమగ్రత, భద్రతను కాపాడాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ అన్నమనేని గోపాల్‌రావు కోరారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నక్కలగుట్టలోని కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు బీ వెంకటేశ్వర్‌రావు, పీ గణపతి, పీ మోహన్‌రెడ్డి, వీ తిరుపతిరెడ్డి, చీఫ్ విజిలెన్స్ అధికారి బీ జనార్దన్, సీజీఎంలు సదర్‌లాల్, మధుసూదన్, మోహన్‌రావు, రవీంద్రనాథ్, కేఎస్ గుట్ట, కిషన్, అశోక్, జాయింట్ సెక్రటరీ రమేశ్‌పాల్గొన్నారు.

**పలు విద్యాసంస్థల్లో..**

హనుమకొండ చౌరస్తా/హనుమకొండ/న్యూశాయంపేట : సర్దార్‌వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలోని పలు విద్యాసంస్థల్లో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమకొండలోని ప్రభుత్వ వృత్తివిద్యాజూనియర్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ –1, 2 ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేయూ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ పీ దివాకర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు ఆర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ సవ్వాసి శ్రీనివాస్, అధ్యాపకులు బెడుదం శ్రీనివాస్, ఎం రాజేంద్రప్రసాద్, ఎం సమ్మయ్య, పీ విజయ్‌కుమార్, ఎండీ ఖాదర్‌బాబా, ఏ దిలీప్, డీ రవి, సీహెచ్ నాగపరమేశ్వరి, జైపాల్, భిక్షం పాల్గొన్నారు. అలాగే, ఎల్బీ కాలేజీలో కూడా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపాల్ అరుణ, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ కే రాజేందర్ రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు హింగె రాజేశ్వర్‌రావు, యు శ్రీనివాస్, వలంటీర్లు భరత్, రాజేశ్, ప్రశాంత్, రాహుల్, దేవేందర్, సువాస్, అఖిల్ పాల్గొన్నారు. అలాగే, సుబేదారిలోని ఆర్ట్స్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ హనుమంతు జాతీయ సమైక్యతా ప్రతిజ్ఞ చేయించారు.

## 'ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం హేయం'

ఎల్కతుర్తి, అక్టోబర్ 31 : మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నం చేయడం అత్యంత హేయమైన చర్య అని జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ అన్నారు. మంగళవారం ఆయన ఎల్కతుర్తిలో విలేకరులతో మాట్లాడుతూ ప్రతిపక్షాల వైపు ప్రజలు లేరనే అక్కసుతో అల్లకల్లోలం చేయాలని ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రభాకర్‌రెడ్డిపై హత్యాయత్నానికి పాల్పడింది కాంగ్రెస్ కార్యకర్తేనని తెలుస్తున్నదన్నారు. గాంధీభవన్‌కు రేవంత్‌రెడ్డి లాంటి గాడ్సేలు వచ్చిన తర్వాత ఇలాంటి దాడులు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. ప్రాణాలు ఫణంగా పెట్టి సాధించిన తెలంగాణను నేడు సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తుంటే, అభివృద్ధి అడ్డుకోవాలని ప్రతిపక్షాలు చూడడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. సమావేశంలో ఎంపీపీ మేకల స్వప్న, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గొడిశాల సమ్మయ్యగౌడ్, రైతుబంధు సమితి కోఆర్డినేటర్ పోరెడ్డి రవీందర్‌రెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ ఎల్తూరి స్వామి, నాయకులు కొమ్మిడి నిరంజన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రావు, లోకిని సూరయ్య, చదిరం వసంత, హింగె శివాజీ, అల్లకొండ రాజు, ప్రభాకర్‌రావు, కార్తీక్, సాతూరి శంకర్ పాల్గొన్నారు.

## ఫార్మసీ యాక్టు అమలుతోనే వృత్తిగౌరవం

హనుమకొండ చౌరస్తా, అక్టోబర్ 31: ఫార్మసీ యాక్టు అమలుతోనే వృత్తిగౌరవం దక్కుతుందని ఫార్మసీ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ గవర్నమెంట్ ఫార్మాసిస్టుల అసోసియేషన్ రాష్ట్ర నాయకుడు ఉప్పు భాస్కర్‌రావు అన్నా రు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫార్మసీ కౌన్సిల్ ఎన్నికల కోసం రిటర్నింగ్ అధికారిగా ఐఏఎస్ అధికారి దాసరి హరిచందనను ప్రభుత్వం నియమించిందన్నారు. అయితే, ఓటు వేసేందుకు పోస్టల్ బ్యాలెట్స్ తమకు ఇంకా రాలేదని తెలిపారు. కాగా, ప్రైవేట్ మెడికల్ షాపుల్లో క్వాలిఫైడ్ ఫార్మసిస్టుగా ఉద్యోగం చేస్తున్న వారిని ఒక ప్యానెల్‌కు చెందిన వారు డబ్బులు ఇస్తామని చెప్పి పోస్టల్ కవర్లను సమీకరించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★శ్రీ విజయలక్ష్మి వెజ్ – నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133
KMM-10471

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**CHANGE OF NAME**

I, **LAKSHMI SUNITHA DEVI** (New Name), previously called **SUNITHADEVI G** (Old Name), and residing at H.No. 9-18, Kothapally, Regonda, Jayashankar Bhupalpally District, T.S, India and solemnly declare.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565